క్లుప్తంగా

సుద్దముక్కపై జ్యోతిరావు పూలే ప్రతిమ


జ్యోతిరావుపూలే ప్రతిమ

కాశీబుగ్గ: స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళి అర్పిస్తూ అతని చిత్రాన్ని సుద్దముక్కపై అద్భుతంగా చెక్కారు పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన కొత్తపల్లి రమేష్ ఆచారి. దీన్ని రూపొందించేందుకు సుమారు రెండు గంటలు పట్టినట్టు రమేష్ ఆచారి చెప్పారు.

అరతులం బంగారం విరాళం


విరాళాన్ని అందజేస్తున్న వైకుంఠరావు దంపతులు

కంచిలి: కంచమ్మతల్లి అమ్మవారికి వడ్డానం తయారీ కోసం బొగాబెణి ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు, కేసమ్మ దంపతులు అర తులం బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. కమిటీ ప్రతినిధి జగదీష్ పట్నాయక్‌కి బంగారాన్ని మంగళవారం అందజేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, డొక్కరి దాలయ్య, కుణితి తిరుపతి పాల్గొన్నారు.

మందస సమస్యలు పరిష్కరించండి


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

మందస: మండలంలోని భూ సమస్యలపై వచ్చిన వినతులను పరిష్కరించాలని మంత్రి సీదిరి అప్పలరాజు అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావులతో మంగళవారం మందసలో మాట్లాడారు. పలాసలో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో మందసకు సంబంధించి పలు వినతులు అందాయన్నారు. ఈ సమస్యలపై మంత్రి సీదిరి వారితో చర్చించారు. సమన్వయంతో పని చేసి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

తక్షణమే స్పందించి సరిచేశారు


మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 20వవార్డులో ఇటీవల జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో స్థానికులు నీటి సమస్యను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సంబంధిత సిబ్బంది మంగళవారం మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. కోఆప్షన్ సభ్యుడు సంతోష్‌కుమార్, శానిటేషన్ కార్యదర్శి చక్రధర్ పనులు పర్యవేక్షించారు.

పలాసలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక రేపు

పలాస: పలాసలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం ఉదయం పది గంటలకు సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు టెక్కలి ఆపరేషన్ ఈఈ వి.రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పది నుంచి 11.30 గంటల వరకు విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణతో కమిటీ సభ్యులు చర్చిస్తారని, ఆ తరువాత విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ఉంటుందన్నారు. ఇందులో లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

యూహెచ్‌సీ సందర్శన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 20వ వార్డులోని అర్బన్ హెల్త్‌సెంటర్‌లో అధునాతన సౌకర్యాలు ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ అన్నారు. అర్బన్ హెల్త్‌సెంటర్‌ను మంగళవారం సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గజ్జి బాలయ్య, బమ్మిడి సుధాకర్ ఉన్నారు.

రైతు కుల సంఘం అధ్యక్షుడుగా బాలరాజు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మండల రైతు కుల సంఘం అధ్యక్షుడుగా గిన్ని బాలరాజు ఎన్నికయ్యారు. పట్టణంలోని బంద చెరువు గట్టుపై ఉన్న ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో మున్సిపాలిటీ, మండలానికి చెందిన రైతులంతా రాష్ట్ర రైతు కులసంఘం కార్యదర్శి బుడ్డెపు కామేశ్వర రెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కాళ్ల ధర్మారావు, ఉపాధ్యక్షులుగా దున్న లోకనాథం, నర్తు బానోజీరావు, పాతిర్ల శేఖర్ తదితరులను ఎన్నుకున్నారు.

పూలే జీవితం..అందరికీ ఆదర్శం


వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గురుకులంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


మందస: పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పీఎస్‌పురం ఉపాధ్యాయులు


నందిగాం: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి


కవిటి: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో సూర్యనారాయణ, ఎంపీపీ పద్మ


ఇచ్ఛాపురం రూరల్: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ పుష్ప


టెక్కలి: పూలే, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు


కాశీబుగ్గ: పూలే జయంతి కార్యక్రమంలో ఉపాధ్యాయులు


కోటబొమ్మాళి: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


టెక్కలి: ఎస్సీ బాలుర వసతి గృహంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సమతా సైనిక్‌దళ్ జిల్లా కార్యదర్శి రామారావు, ఏఎస్‌డబ్ల్యూవో జి.ప్రసాద్ తదితరులు

కవిటి: మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎంపీపీ కడియాల పద్మ, ఎంపీడీవో పి.సూర్యనారాయణ అన్నారు. శిలగాం గ్రామ సచివాలయంలో మంగళవారం పూలే 196వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ మాట్లాడుతూ.. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణ కోసం పూలే విశేషంగా కృషిచేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కొర్రాయి గోపాల్, పంచాయతీ కార్యదర్శి నెమలిపురి మన్మథరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి మత్స్యకార గురుకుల పాఠశాల, నగరంపల్లి, వజ్రపుకొత్తూరు, గరుడబద్ర, రాజాం, నువ్వలరేవు, కాశీనగర్ తదితర పాఠశాలల్లో పూలే జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని వక్తలు కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందస: పాత్తంగి–సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు జరిగాయి. బడుగు, బలహీనవర్గాల విద్యాభ్యున్నతికి పూలే చేసిన కృషిని వక్తలు గుర్తు చేశారు. ఉపాధ్యాయులు సోమనాథ్, కరుణాకర్, భీమారావు, సుశాంత్, ఢిల్లీ, నారాయణరావు, తుంబేశ్వర్ పాల్గొన్నారు.

నందిగాం: బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు పలువురు నాయకులు, అధికారులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావు, మలియా కృష్ణారావు, బాలక మధు, ఇంజినీరింగ్ అధికారి సంతోష్‌కుమార్, ఏపీవో నాగరాజు, ఈసీ ప్రకాష్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: పూలే గొప్ప సంఘసంస్కర్తని ఎంపీపీ బోర పుష్ప కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కె.రామారావు, ఏపీవో పి.శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు జి.ఢిల్లీరావు, పి.రాజశేఖరరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, లోపింటి దీనబందు రెడ్డి, వలపల రమణ, బాకి లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యుడు బెజ్జో, ఉప్పాడ రాజారెడ్డి, ఖొగయ్య పాల్గొన్నారు.

టెక్కలి: భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.ప్రభాకర్రావు, కార్యదర్శి ఎస్.వి.జగన్నాథం కోరారు. జ్యోతిరావు పూలే జయంతి తో పాటు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతోత్సవాలను టెక్కలిలో నిర్వహించారు. ఈ సందర్భంగా గొడగలవీధి నుంచి అంబేడ్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూలే, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కేవీపీఎస్ నాయకుడు మిస్కా కృష్ణయ్య, డీటీఎఫ్ నాయకుడు కోత ధర్మారావు, వివిధ సంఘాల ప్రతినిధులు రాంబాబు, రేవతి, కె.పాపారావు, ప్రతాప్, రాము, మోహన్, రామారావు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: కాశీబుగ్గ జెడ్పీ హైస్కూల్‌లో పూలే జయంతి కార్యక్రమం జరిగింది. హెచ్ఎం వై.చిన్నంనాయుడు, ఉపాధ్యాయులు మురళి, యతిరాజులు, అప్పారావు, మోహన్‌రావు, నగిరి లక్ష్మిదేవి, వేదవతి, శ్రీదేవి, శరత్‌బాబు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయంలో పూలే జయంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో నిశ్చల, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ వెంకటరావు, ఈఓపీఆర్‌డీ తులా రాజారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రోణంకి మల్లయ్య, అన్నెపు రామారావు, ఎస్.వినోద్ పాల్గొన్నారు.


సోంపేట: పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సోంపేట: జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని సోంపేటలో జైభీమ్ సేన సంఘం అధ్వర్యంలో నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు నగిరి మోహనరావు, ప్రధాన కార్యదర్శి డి.వెంకటరావు, సలహాదారుడు చింత ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమం చేరువ

- మంత్రి సీదిరి అప్పలరాజు
- తాళ్లగురంటిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న మంత్రి అప్పలరాజు

మందస: ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. తాళ్లగురంటి పంచాయతీలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు బాగు పడుతున్నాయన్నారు. మారుమూల ప్రాంతాలకు కూడా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేస్తున్నామన్నారు. ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో సంస్కరణలు తీసుకువచ్చి.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. ఈ ప్రాంతంలో రెండు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వీటిని కూడా పరిష్కరిస్తానన్నారు. తాళ్లగురంటి పంచాయతీలోని గిరిజన గ్రామాల్లో మంత్రి అప్పలరాజుకు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ సవర బసంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, ఎంపీడీలో వాయలపల్లి తిరుమలరావు, తహసీల్దార్ బడే పాపారావు, వ్యవసాయాధికారి కె.నాగరాజు, ఏఈలు గార రామ్మోహనరావు, ప్రసన్నకుమార్, ఎల్.యోగి, కణితి కృష్ణారావు, సీడీపీవో కె.వసుంధరాదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, ఎంపీటీసీ సభ్యురాలు నల్ల అనిత పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన గొర్రెల కాపరులు


మంత్రి అప్పలరాజుకు సమస్యను తెలియజేస్తున్న కాపరులు

కాశీబుగ్గ: పిడుగుపడి 28 జీవాలను కోల్పోయిన బాధితులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పరాజును మంగళవారం కలిశారు. సుమారు రూ.నాలుగున్నర లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కుక్కల దాడిలో 14 జీవాలు చనిపోయావని..వాటికి కూడా పరిహారం అందలేదని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో బాధితులు డొక్కరి శివ, రాజారావు, పాపారావు, మాలయ్య, కోరాడ సోమయ్య, బొల్ల సూర్యనారాయణ న్నారు. శాఖాపరంగా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

సంక్షిప్తంగా...

చలివేంద్రం ప్రారంభం

కవిటి: వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా అందించే నీటితో ప్రయాణికులు దాహార్తి తీర్చుకోవాలని ఎస్సై కె.రాము, ఎంపీడీవో పి.సూర్యనారాయణ అన్నారు. కవిటి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావుతో కలిసి అధికారులు మంగళవారం ప్రారంభించారు. తొలిరోజున చల్లని మజ్జిగను ప్రజలకు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు పూడి నీలాచలం, మాజీ సర్పంచ్ బెందాళం వెంకటేశ్వరరావు, ఉషోదయసంఘం అధ్యక్షుడు పాండవ శేఖర్, ఈవో జి.వీరభద్ర స్వామి ఉన్నారు.

సోంపేట:ఇచ్ఛాపురం యువసూర్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోంపేటలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి ప్రారంభించారు. ఉప సర్పంచ్ ఎం.వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పాడుగు కామేష్, ట్రస్టు సభ్యులు మణికంఠ, బాలు, నవీన్ పాల్గొన్నారు.

ఆరోగ్య సర్వే పరిశీలన

వజ్రపుకొత్తూరు: జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో భాగంగా మంగళవారం కొండవూరు గ్రామంలో చేపట్టిన సర్వే ప్రకియను వజ్రపుకొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఎంఓ ఎస్‌కేఎస్ బాషా మంగళవారం పరిశీలించారు. అంగన్‌వాడీ చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేశారు.

క్షతగాత్రుడుకి పరామర్శ

కంచిలి: జాడుపూడి కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గొల్లపుట్టుగ గ్రామానికి చెందిన మురపాల మోహనరావును ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

క్రమశిక్షణతో చదవాలి

వజ్రపుకొత్తూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో డి.తులసీరావు అన్నారు. కొండవూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం జరిగింది. సర్పంచ్ కె.భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.చిట్టిబాబు, హెచ్ఎం యు.వేణుగోపాల్ పాల్గొన్నారు.

సక్రమంగా రికార్డుల నిర్వహణ

సోంపేట: పంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని డీఎల్‌పీవో అలివేలు మంగమ్మ సచివాలయ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం బారువ మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి సునీల్, సర్పంచ్ యర్ర రజనీ ఉన్నారు.

కృష్ణమూర్తికి సత్కారం

కాశీబుగ్గ: తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన కవిసమ్మేళనంలో 'సభ్యతా సంస్కారం' కవితా గానం చేసిన పట్టణానికి చెందిన డాక్టర్ తెప్పల కృష్ణమూర్తిని శ్రీశ్రీ కళావేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కార్యవర్గ సభ్యులు సత్కరించారు. కృష్ణమూర్తిని మాజీ ఎంపీ కణితి విశ్వనాథం, పలాస లయన్స్ క్లబ్స్ సభ్యులు, జనజాగృతి, లలి కళారంజని, తెలుగురచయితల వేదిక సభ్యులు అభినందించారు.

ఘనంగా అమ్మవారి వార్షికోత్సవం

నందిగాం: పెంటూరులోని చింతపోలమ్మ, నీలమణిదుర్గ అమ్మవార్ల ఆలయ పంచమ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామ పురోహితులు రేజేటి బోసుబాబు, మేడేపల్లి రమేష్‌బాబుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

పోలీసుల అదుపులో నాయకులు

మందస: బోయ, వాల్మీకిలను ఎస్టీలుగా చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్న ఐదుగురు గిరిజన, ప్రజా సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై వై.రవికుమార్ మంగళవారం తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో సవర ధర్మారావు, గురునాథ్, ఫాల్గుణరావు, ఆర్.దిలీప్‌కుమార్, మట్ట ధర్మారావు ఉన్నారన్నారు.

కంచిలి టీడీపీలో గ్రూపుల సెగ!

కంచిలి: మండల టీడీపీ నాయకులు రెండు గ్రూపులుగా విడిపోతున్నారు. ఈ విషయం మంగళవారం మరోసారి బహిర్గతమైంది. మండల కేంద్రానికి వచ్చిన ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లకు స్థానిక సమస్యలపై నాయకులు వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఆ పార్టీ నాయకులు జగదీష్ పట్నాయక్, పైల పురుషోత్తంరెడ్డి తదితరులు ఎస్.ఆర్.సి.పురం మెయిన్‌రోడ్డు పక్కన రైల్వే స్థలాల్లో షాపులు పెట్టినవారు, నివసించేవారు తమకు సంబంధిత అధికారులు నోటీసులు ఇచ్చారని.. ఆదుకోవాలని విన్నవించారు.

తర్వాత కంచిలి మెయిన్‌రోడ్డులో మరో గ్రూపునకు చెందిన మాదిన రామారావు, కామేష్‌రెడ్డి, మద్దిల ఆనంద్, బొడ్డ హరిబాబు తదితరులు స్థానికులతో కలిసి కంచిలి పట్టణంలోకి ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు రావడం లేదని, సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

భవిష్యత్తుకు భరోసా


కవిటి: గొర్లెపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు


కవిటి: ఆర్.బైరిపురంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.ప్రకాష్, ఎంపీపీ పద్మ


ఇచ్ఛాపురం రూరల్: మశాఖపురంలో కార్యక్రమం నిర్వహిస్తున్న గృహసారథులు


సంతబొమ్మాళి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ రవికుమార్‌రెడ్డి తదితరులు


ఇచ్ఛాపురం: సెల్‌ఫోన్లకు అతికించిన స్టిక్కర్లను చూపిస్తున్న లబ్ధిదారులతో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


వజ్రపుకొత్తూరు: పూండి- గోవిందపురంలో స్టిక్కర్ అతికిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు


సోంపేట: బుసాబద్రలో కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో భవిష్యత్తుకు భరోసా లభించిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని మండుటెండలో కూడా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తుండగా.. లబ్ధిదారులు చేకూరిన లబ్ధిని తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి యజమాని అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గోడపై..సెల్‌ఫోన్‌పై అతికిస్తున్నారు. కంచిలి మండలం ఎస్.ఆర్.సి.పురం గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు.


కంచిలి ఎస్.ఆర్.సి.పురంలో స్టిక్కర్‌ను అతికిస్తున్న మహిళ కొత్తకోట లలిత. ఆసక్తిగా చూస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు


కోటబొమ్మాళి: పట్టుపురంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు తదితరులు


నందిగాం: కణితూరులో కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి


పలాస: బ్రాహ్మణతర్లాలో స్టిక్కర్ అతికిస్తున్న గృహసారథులు


టెక్కలి: గోపినాథపురంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు తదితరులు


మందసలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో స్టిక్కర్లు చూపుతున్న పార్టీ నాయకులు